teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 350 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 13 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లకు తెలంగాణ ప్రభుత్వం ప్లాన్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**

**అత్యద్భుతంగా మార్చడంలో అందరి సహకారం అవసరం**



హైదరాబాద్, మే 12 (తీన్మార్ న్యూస్): ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరుపొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని

మిగతా 2 లో



02

## శ్రీవాణి దర్శన టికెట్ల మిగిలిపోయాయని దుష్ప్రచారం

తిరుమలలో శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిన సందర్భం లేదు

అవాస్తవమని టీటీడీ వెల్లడి




# మూడు రోజుల్లోనే పాక్‌కు దిమ్మ తిరిగింది

## సిందూరం తుడిచేస్తే ఏంజరుగుతుందో పాకిస్తాన్‌కు చూపించాం

భారత సైన్యం ధైర్య సాహసాలు ప్రపంచం చూసింది

సైన్యానికి భారతీయుల తరపున సెల్యూట్ : ప్రధాని



పహల్గాం ఉగ్రదాడితో భారత ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేశారని సిందూరాన్ని తుడిచేస్తే ఏం జరుగుతుందో పాకిస్తాన్ కు మన సైన్యం చూపించిందని ప్రధాని మోదీ అన్నారు. సైన్యానికి భారతీయుల తరపున సెల్యూట్ చేస్తున్నాట్లు మోదీ చెప్పారు.

## సమాచార (ఆర్టిఐ) శాఖలో కమిషనర్ల నియామకం

**నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం**

**గత రెండున్నరేళ్లుగా ఖాళీగా ఉన్న పదవులకు మోక్షం**




హైదరాబాద్, మే 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సమాచార శాఖలో నలుగురు కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. గత రెండున్నరేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పదవుల్లో పీవీ శ్రీనివాస్ రావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, మోహసిన్ పర్వీన్, దేశాల భూపాల్ లను కమిషనర్లుగా నియమిస్తూ రాష్ట్ర సీఎస్ రామకృష్ణా రావు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వీరంతా మూడేళ్లు పదవిలో కొనసాగుతారు. కాగా ఇదివరకే సమాచారశాఖ ప్రధాన కమిషనర్ గా జి. చంద్రశేఖర్ రెడ్డిని నియమించింది రాష్ట్ర ప్రభుత్వం.



02

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం భేటీ

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి వివరణ

ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్‌తో చర్చ



02

## శాంతించిన ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలు

**గత 40 రోజులుగా చేస్తున్న సమ్మె విరమణ**

**కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వ చర్చలు సఫలం**

## బుద్ధవనాన్ని సందర్శించిన అందగత్తెలు

పాల్గొన్న 22 మంది సుందరీమణులు

నృత్యాలతో వందల సంఖ్యలో కళాకారులు ఘనంగా స్వాగతం



నల్గొండ, మే 12 (తీన్మార్ న్యూస్): మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనబోయే అందగత్తెలు సోమవారం బుద్ధవనాన్ని సందర్శించారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన 22 మంది సుందరీమణులు నాగార్జునసాగర్ లోని బుద్ధవనంలో పర్యటించారు. కాగా వీరికి జానపద, గిరిజన నృత్యలతో వందల సంఖ్యలో

మిగతా 2 లో



## దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర

**యాత్ర నిర్వహించేందుకు నిర్ణయించిన బీజేపీ**

**ప్రధాని ప్రతిభను హైలైట్ చేస్తూ 11 రోజుల పాటు ప్రచారం**

న్యూ ఢిల్లీ, మే 12 (తీన్మార్ న్యూస్): పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత్‌తో కాల్పుల విరమణకు పాక్ దిగిరావడంతో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహించేందుకు నిర్ణయించింది. పాక్

మిగతా 2 లో



## సీఎం సొంత జిల్లాలో గాల్లో కలిసిన ఓ రైతు ప్రాణం

వడదెబ్బకు ధాన్యం కుప్పలపైనే మృతి..

పంటను కొనే దిక్కు లేదు..

అందాల పోటీల్లో మునిగితేలుతున్న సీఎం

సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు





హైదరాబాద్, మే 12 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు పెట్టారు. అందాల పోటీల్లో ముఖ్యమంత్రి మునిగితేలుతుంటే మరోవైపు వడదెబ్బకు తాళలేక ధాన్యం కుప్పలపైనే ఓ అన్నదాత బలికావడం

మిగతా 2 లో



## కమర్షియల్ టాక్స్ శాఖలో మొత్తంగా 6 శాతం ప్రగతి

02

**రాష్ట్ర ఖజానాకు రూ.500 కోట్ల ఆదాయం**

ఇది మంచి పరిణామం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి




## మానవత్వమా.. మావోయిస్ట్ మరణకాండా..

విశ్వవిద్యాలయాల విద్యార్థి నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్, మే 12 (తీన్మార్ న్యూస్): మానవత్వమా.. మావోయిస్ట్ మరణకాండా.. అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాసాడి బాపురావు సర్

మిగతా 2 లో

## భారత్- పాక్ ల మధ్య ముగిసిన డీజీఎంవోల చర్చలు

**ఈ మేరకు అధికారిక వర్గాలు వెల్లడి**

**POK అంశాలపై ప్రధానంగా చర్చించినట్టు సమాచారం**



న్యూ ఢిల్లీ, మే 12 (తీన్మార్ న్యూస్): భారత్- పాక్ ల మధ్య డీజీఎంవోల చర్చలు ముగిశాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు జరిపిన ఈ చర్చలు ముగిసినట్టు అధికారిక వర్గాలు వెల్లడించాయి. హాట్ లైన్ ద్వారా జరిగిన ఈ చర్చల్లో భారత్ తరపున లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, పాక్ తరపున మేజర్ జనరల్

మిగతా 2 లో



## దేశ రాజధానిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం

ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం

న్యూ ఢిల్లీ, మే 12 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు

మిగతా 2 లో

# మూడు రోజుల్లోనే పాక్‌కు దిమ్మతిరిగింది

న్యూ ఢిల్లీ, మే 12 (తీన్మార్ న్యూస్): పహల్గాం ఉగ్రదాడితో భారత ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేశారని సిందూరాన్ని తుడిచేస్తే ఏం జరుగుతుందో పాకిస్తాన్ కు మన సైన్యం చూపించిందని ప్రధాని మోదీ అన్నారు. సైన్యానికి భారతీయుల తరఫున సెల్యూట్ చేస్తున్నాట్లు మోదీ చెప్పారు. భారత సైన్యం ధైర్య సాహసాలు ప్రపంచం చూసిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు. పాక్ మన మీద దొడ్డి దారిన దాడి చేసిందని, కలలో కూడా ఊహించని రిప్లై ఇచ్చామని అన్నారు. మూడు రోజుల్లోనే పాక్‌కు దిమ్మతిరిగేలా చేశామని, భారత్ దాడి తట్టుకోలేక పాక్ ప్రపంచం ముందు మోకరిల్లిందని అన్నారు. దీంతో మే 10 న డీజీఎంఓ లతో కాల్పుల విరమణకు వచ్చిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో త్రివిధ దళాలు చూపించిన తెగువ, ధైర్యం ప్రపంచం చూసిందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. పాక్ దొడ్డిదారిన దాడి చేస్తే మనం నేరుగా పాకిస్తాన్ గుండెలపై దాడి చేశామని జాతినుద్దేశించి మాట్లాడారు. మేక్ ఇన్ ఇండియా ఆయుధాలే వాడామని, ప్రతీకారం కోసం సైన్యానికి



ఫ్రీ హ్యాండ్ ఇచ్చామని చెప్పారు. భారత్ చర్యలతో పాక్ నిరాశ, నిస్పృహలలో కూరుకుపోయింది. దేశ ప్రజల రక్షణ కోసం ఏదైనా చేయడానికి సిద్ధమని, ఐక్యతే భారతీయుల బలం అని అన్నారు. పాక్ ఎక్స్ట్రాలు చేస్తే తగిన జవాబు ఇస్తామని పాక్ తదుపరి చర్యలపై కన్నేసి ఉంచామని హెచ్చరించారు మోదీ. పాక్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తోందని, ఉగ్రవాదులే ఆ దేశాన్ని భస్మం చేస్తారని అన్నారు. యుద్ధం తమ సిద్ధాంతం కాదని ఉగ్రవాదులను అంతం చేయడమే తమ లక్ష్యమని మోదీ ప్రసంగంలో పేర్కొన్నారు. దాడికి పర్యవసానం ఎంత దారుణంగా ఉంటో ఉగ్రవాదులకు అర్థం అయ్యింది. పాక్ అణుబాంబు బెదిరింపులను సహించమని పాక్ తో చర్చలు ఉగ్రవాదం, పీఓకే పైనే ఉంటుందని అంతకు మించి చర్చలు ఉండవని అన్నారు. పాక్ తోక జాడిస్తే ధీటుగా జవాబిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## శ్రీవాణి దర్శన టికెట్ల మిగిలిపోయాయని దుష్ప్రచారం

తెలంగాణ బ్యూరో, మే 12 (తీన్మార్ న్యూస్): తిరుమలలో ఆఫ్‌లైన్‌లో ఇస్తున్న శ్రీవాణి దర్శన టికెట్ల మిగిలిపోయాయంటూ సోషల్ మీడియాలో కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టీటీడీ పేర్కొంది. వాస్తవానికి ఆన్ లైన్‌లో 500 టికెట్లు, తిరుపతి ఎయిర్ పోర్ట్ లో 200 టికెట్లను అందుబాటులో ఉంచగా ఎప్పటికప్పుడు భక్తులు బుక్ చేసేసుకుంటున్నారు. ఏరోజు కూడా ఆన్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్లు మిగిలిన సందర్భం లేదు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ప్రతిరోజు 800 టికెట్లను భక్తులకు ఆఫ్ లైన్ లో జారీ చేస్తున్నారు. గత కొన్ని రోజుల్లో ఆఫ్ లైన్ లో పదుల సంఖ్యలో తగ్గాయేకాని, కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో గతవారం రోజుల్లో వందల సంఖ్యలో టికెట్లు మిగిలిపోయినట్లు ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయడం తగదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం భేటీ

హైదరాబాద్, మే 12 (తీన్మార్ న్యూస్): గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శనివారం (మే10) సాయంత్రం గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం వహిస్తుండగా మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవత్వమా.. మావోయిస్ట్ మరణకాండా..



మొదటి పేజీ తరువాయి

విచ్చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుండి విద్యార్థి నాయకులు పాల్గొనటం జరిగింది. ప్రజాస్వామ్యంలో హింసకు తావుండకూడదని ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను కొనసాగించి అమాయక గిరిజనుల ప్రాణాలను కాపాడాలని, అర్బన్ నక్సలైట్ల రూపంలో ఉండి సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు శాంతి సంఘాల పేరుతో సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న స్వయంప్రకటిత మేధావులు పోలీసుల మరణాలపై స్పందించకుండా చర్చలుకు పిలవటం విడ్డూరం అని రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి నాయకులు అభిప్రాయాన్ని తెలిజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు గారు, జాతీయ కార్యవర్గ సభ్యుడు జీవన్, ఓయూ అధ్యక్షులు దృహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనాన్ని సందర్శించిన అందగత్తెలు

మొదటి పేజీ తరువాయి



కళాకారులు ఘనంగా స్వాగతం పలికారు. బుద్ధవనంలో ఉన్న బౌద్ధ విగ్రహం వద్ద ధ్యానం వంటి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సోమవారం బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని ప్రపంచ సుందరీమణులు బౌద్ధవనాన్ని సందర్శించి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని నిర్వాహకులు తెలియజేశారు. కాగా మిస్ వరల్డ్ 2025 కాంటెస్ట్ ఈనెల 31 వరకు హైదరాబాద్ లో జరగనున్న విషయం తెలిసిందే. కాగా, నేడు సాయంత్రం పోటీదారులు చార్మినార్ నుంచి లాడ్‌బజార్ వరకు నడుస్తూ పరిసరాలను వీక్షిస్తారు. షాపింగ్ చేస్తారు. చార్మినార్ చరిత్రను తెలుసుకుంటారు. అనంతరం చౌమొహల్లా ప్యాలెస్‌లో జరిగే స్వాగత విందులో పాల్గొంటారు. ఈ సందర్భంగా సంప్రదాయ వాద్యకచేరీ కొనసాగుతుంది. విందులో తెలంగాణకు సంబంధించి హైదరాబాద్ ధమ్ కీ బిర్యానీ, ఖుర్బానీ కా మీఠా, బగారా బైంగన్, పత్తర్ కీ ఘోష్, పనీర్ టిక్కా, పులావ్, దహీ వడ, పానీపురి, బాదుషా, గులాబ్ జామూన్ లాంటి వంటకాలు రుచి చూపించనున్నారు. ధమ్ కీ బిర్యానీ ఎక్కువ మసాలా ఘాటు లేకుండా తయారు చేయాలని ఆదేశించారు.

ఇక యూరప్, ఆఫ్రికా, అమెరికా, కరేబియన్, ఆసియా ఓషియానా ప్రాంతాల సుందరీమణులు సైతం ఉన్నందున వారి స్థానిక వంటకాలను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. పోటీల్లో పాల్గొనే సుందరీమణుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరంలోని నాలుగు ఫైవ్ స్టార్ హోటళ్లనుంచి మెనూ తెప్పించి పరిశీలించి, ఒక హోటల్‌కు ఆర్డర్ ఇచ్చారు.

ఆసియా వంటకాలలో సుషీ (జపాన్), డిమ్‌సమ్ (చైనా), థాయ్ గ్రీన్ కర్రీ (థాయ్‌లాండ్) వంటివి, యూరోపియన్ వంటకాలైన ఇటాలియన్ పాస్తా, ఫ్రెంచ్ రాటటౌలీ, స్పానిష్ పాయెల్లా, అమెరికా ఖండానికి సంబంధించిన మెక్సికన్ టాకోస్, బ్రెజిలియన్ ఫెయిజోడా, అమెరికన్ బార్బెక్యూ రిబ్స్ లాంటివి, ఆఫ్రికాకు చెందిన ఇథియోపియన్ డోరో వాట్, మొరాకన్ టాగిన్, హమ్మస్‌తో పాటు మెడిటరేనియన్ ఫలాఫెల్, క్వినోవా సలాడ్ లాంటి వాటిని వడ్డించే వీలుందని సమాచారం. మెనూను మిస్ వరల్డ్ లిమిటెడ్ ప్రతినిధులకు చూపి వారు అనుమతించినవే సిద్ధం చేస్తారని తెలుస్తోంది. మే 26న హైటెక్స్‌లో జరిగే గలా డిన్నర్ సందర్భంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కూడా ఉంటుందని చెబుతున్నారు.

## కమర్షియల్ టాక్స్ శాఖలో మొత్తంగా 6 శాతం ప్రగతి

హైదరాబాద్, మే 12 (తీన్మార్ న్యూస్): గత సంవత్సరంతో పోలిస్తే కమర్షియల్ టాక్స్ శాఖలో మొత్తంగా 6 శాతం ప్రగతి కనిపించిందని ఇది మంచి పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. మార్చి నెలలో సీఎస్టీ, వివిటీ ఓవరాల్ గ్రోత్ రూ.600 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా సుమారు రూ.500 కోట్ల ఆదాయం రాష్ట్ర ఖజానాకు సమకూరింది. భవిష్యత్తులోనూ ఇలాగే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయం పెంచుకునే క్రమంలో ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటిని గుర్తించి సరి చేయాలని ఆదేశించారు.



అపార్ట్మెంట్లు, ఫ్లాట్స్ విక్రయాల్లో మంచి ప్రగతి కనిపిస్తున్నప్పటికీ వ్యవసాయ భూములు, ఓపెన్ ఫ్లాట్స్ విక్రయాల్లో ఆశించినంత వేగం కనిపించడం లేదని అన్నారు. విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖలో కొత్తగా తీసుకొచ్చిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ వివిధ శాఖల్లోనూ విస్తృతంగా వినియోగించుకుని, పెద్ద మొత్తంలో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సొసైటీల ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలని, నిజమైన వారిని గుర్తించి ట్రైబల్ సొసైటీలో సభ్యులుగా చేర్చాలని, గిరిజన సంక్షేమ శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి పకడ్బందీగా అమలు చేసి అసలైన గిరిజనులకు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. జిల్లా కేంద్రాల్లో ఉన్న విలువైన భూములను గుర్తించి వాటిని సంరక్షించే బాధ్యతలు వెంటనే చేపట్టాలని చెప్పారు. నిర్మాణం అనుమతుల విషయంలో హెచ్ఎండీఏ వేగం పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లకు తెలంగాణ ప్రభుత్వం ప్లాన్

మొదటి పేజీ తరువాయి

ఇంకా మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లకు తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందని ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. సోమవారం హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో సోనాటా సాఫ్ట్‌వేర్ కొత్త క్యాంపస్ ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లో హైదరాబాద్ దూసుకుపోతోందని హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసడర్లుగా మారాలని మన విజయాలను ప్రపంచానికి చూపాలని పిలుపునిచ్చారు.

**సంక్షేమంతో పాటు పరిశ్రమలకు మద్దతు:**

నిరుద్యోగులకు తమ ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఇంకా అనేక రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ కు హబ్‌గా మారిందన్నారు. ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందన్నారు. నగరంలో అనేక ప్రముఖ కంపెనీలు తమ క్యాంపస్ లను విస్తరిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రజా



ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు.

**పెట్టుబడుల్లో నంబర్ వన్:**

డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామన్నారు. 2025లో దావోస్‌లో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని సీఎం చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. రాష్ట్రం పోలీసింగ్, శాంతిభద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలో నంబర్ వన్ గా ఉందని వెల్లడించారు. 66 లక్షల మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్ స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో ఏఐ నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు.

## శాంతించిన ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలు




తెలంగాణ బ్యూరో, మే 12 (తీన్మార్ న్యూస్): ఎట్టకేలకు ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాలు శాంతించాయి. గత 40 రోజులుగా తెలంగాణలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు చేస్తున్న సమ్మెను విరమించాయి. సోమవారం కాలేజీల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమిస్తున్నట్టు ప్రకటించాయి. అయితే గత మూడేళ్లుగా కాలేజీలకు చెల్లించాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు సమ్మెకు దిగాయి. దీంతో రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీల పరిధిలో జరగాల్సిన సెమిస్టర్ పరీక్షలు ఇంతవరకు జరగలేదు. తాము ప్రభుత్వానికి ఎంత సహకరిస్తున్నా, ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇస్తున్నా ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు మాత్రం ఇవ్వకపోవడంతో తప్పనిసరై సమ్మెకు దిగినట్టు యాజమాన్యాలు పేర్కొన్నాయి. సోమవారం జరిగిన చర్చల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సమ్మె విరమిస్తున్నట్టు కాలేజీ యాజమాన్యాలు పేర్కొన్నాయి. ఈనెల 14 నుంచి జరగాల్సిన సెమిస్టర్ పరీక్షలు యథాతథంగా నడుస్తాయని పేర్కొన్నారు.

## సీఎం సొంత జిల్లాలో గాల్లో కలిసిన ఓ రైతు ప్రాణం





మొదటి పేజీ తరువాయి

అత్యంత బాధాకరమని అన్నారు. రేవంత్ చేతకానితనం వల్ల సీఎం సొంత జిల్లా పాలమూరులోని పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామంలో గుగులోతు కిషన్ (51) అనే రైతు నిండుప్రాణం గాలిలో కలిసిపోయిందని తెలిపారు. ఇది ముమ్మాటికీ ముఖ్యమంత్రి చేసిన హత్యే అని కీలక వ్యాఖ్యలు చేశారు. పెట్టుబడి సాయం ఎగ్గొట్టినా, రుణమాఫీ పేరిట మోసం చేసినా ఆరుగాలం కష్టించి పండించిన పంటను చివరికి కొనే దిక్కు కూడా లేకపోవడంతో తెలంగాణ రైతన్న అనాథలా మారాడని అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. అంతేకాదు ఓవైపు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం అకాల వర్షాలతో కండ్లముందే కొట్టుకుపోతున్న దుస్థితి మరోవైపు మండుతున్న ఎండలను తట్టుకోలేక రైతుల గుండెలు పగులుతున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. వీటికి పూర్తి బాధ్యత ఈ దద్దమ్మ కాంగ్రెస్ సర్కారుదేనని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి పడిగాపులు పడుతున్నా పట్టించుకునే వాడు లేకపోవడంతో అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వడదెబ్బకు, సర్కారు నిర్వాకానికి బలైన అన్నదాత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రికి సోయి ఉంటే కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల కష్టాలు తీర్చాలి. లేకపోతే కట్టలు తెంచుకునే అన్నదాతల ఆగ్రహానికి ఈ కాంగ్రెస్ సర్కారు కొట్టుకుపోతుందని అన్నారు.


## దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర

మొదటి పేజీ తరువాయి

ఉగ్రవాదంపై భారత సాయుధ బలగాలు సాధించిన విజయం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ ప్రతిభను హైలైట్ చేస్తూ 11 రోజుల పాటు ప్రచారం నిర్వహించనుంది. ఈనెల 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ బీజేపీ కార్యకర్తలు, నేతలు దేశవ్యాప్తంగా జాతీయ పతాకాలు ప్రదర్శిస్తూ ర్యాలీలు నిర్వహించనున్నారు. తిరంగా యాత్ర నిర్వహణపై గత ఆదివారం నుంచి కసరత్తు జరుగుతోంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ సమావేశమై దీనిపై విస్తృతంగా చర్చించారు. బీజేపీ ప్రధాన కార్యదర్శులతోనూ జేపీ నడ్డా సోమవారం సమావేశమై యాత్రకు తుదిరూపు ఇచ్చారు. బూత్ స్థాయి కార్యకర్తల నుంచి, మంత్రుల వరకూ ఈ తిరంగ యాత్రలో పాల్గొని ఆపరేషన్ సింధూర్, భారత సైన్యం సాధించిన విజయాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించారు. సీనియర్ నేతలు వినోద్ తావ్డే, సంబిత్ పాత్ర, తరుణ్ చుగ్ తదితర సీనియర్ నేతలు ఈ యాత్రను సమన్వయపరుస్తూ దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా యాత్రను తీసుకు వెళ్లే బాధ్యతను అప్పగించారు.

## భారత్- పాక్ ల మధ్య ముగిసిన డీజీఎంవోల చర్చలు

మొదటి పేజీ తరువాయి



కాశిఫ్ చౌదరి పాల్గొన్నారు. అయితే ఈ చర్చలు సోమవారం మధ్యాహ్నమే జరగాల్సి ఉండగా సాయంత్రానికి వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల తగ్గింపు, POK అంశాలపై ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తోంది. కాగా జమ్ము కశ్మీర్లో పహల్గాం ఉగ్రదాడి పహల్గం అనంతరం.. POKపై భారత్ ఆపరేషన్ సిందూర్, సరిహద్దులో పాక్ కాల్పులు వంటి చర్యలతో ఇరు దేశాలు యుద్ధానికి దిగి మే 10న కాల్పుల విరమణ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు డీజీఎంవో అధికారులు ఈ చర్చలు జరిపారు.

## దేశ రాజధానిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాధనలు పెట్టింది. కాగా పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ ఆమోదం తెలిపింది. అతి త్వరలో ఈ నిర్మాణం చేపట్టనున్నారు. కాగా పీ.వీ. నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ 2024 ఏప్రిల్ లో ఎన్ డీ ఎం సీ కి లేఖ రాసి, ఆంధ్ర భవన్ లేదా తెలంగాణ భవన్ వద్ద పీవీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరింది. విగ్రహం కాంస్యంతో తయారు చేయాలని, ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం విగ్రహం పక్కన ఉంచాలని ప్రతిపాదించింది. కాగా ఈ ప్రతిపాదనను న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ ఎన్డీఎంసీ 2025 మార్చి 27 జరిగిన సమావేశం ముందుకు తీసుకు వచ్చింది.

# మండలంలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్‌లపై శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): ఆకాంక్షిత (ఆస్పిరేషనల్ బ్లాక్) గంగారం మండలంలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సోమవారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని టీజీ స్కాన్ హాలులో జిల్లాస్థాయి అధికారులు గంగారం మండలం బ్లాక్ స్థాయి అధికారులు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో గంగారం మండలం దేశంలోనే మొదటి స్థానంలో ఎంపిక అయినందున ఆ మండలానికి సంబంధించి క్షేత్రస్థాయిలో మాత శిశు సంక్షేమం, ఆరోగ్యం పౌష్టిక ఆహారం అందించుట, వైద్యం, అత్యుత్తమ విద్య బోధనలు తదితర అంశాలపై అధిక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, ఆకాంక్షిత (ఆస్పిరేషనల్ బ్లాక్) ప్రోగ్రాం నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాల మేరకు పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అప్పర్ ప్రైమర్ హై స్కూల్, లలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పర్చాలని ప్రస్తుతం అందిస్తున్న పౌష్టిక ఆహారాలకు పాటు మరింత బలంగా దృఢంగా పిల్లలు మహిళలు ఉండేందుకు సహజ సిద్ధమైన ప్రకృతి ఆహారం అందించే విధంగా కృషి చేయాలని, వారి ఆరోగ్యం పై వైద్య ఆరోగ్యశాఖ ప్రతినిత్యం వైద్య క్యాంపులు నిర్వహించాలని, ప్రాథమిక స్థాయిలో అత్యుత్తమ విద్య ప్రమాణాలు కలిగిన బోధనలు అందించాలని సూచించారు తద్వారా లక్ష్యాలను చేరుకోవడం జరుగుతుందని అన్నారు అందుకు ప్రతి ఒక విభాగం సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డి సి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవి రాథోడ్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, హార్టికల్చర్ ఏడి జినుగు మరియన్న, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, సంబంధిత ఎంపీడీవో అప్పారావు, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం అధికారి శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మదిగట్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**చిన్నారెడ్డి ఆదేశాలతో, పెంటన్న యాదవ్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**



పెద్దమందడి, మే 12 ( తీన్మార్ న్యూస్) రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి గారి ఆదేశాల మేరకు, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుంచి మంజూరైన రూ. 56,000 విలువైన చెక్కును పెద్దమందడి మండలం, మద్దిగట్ల గ్రామానికి చెందిన కుప్పిరెడ్డి లక్ష్మికి అందజేశారు. ఆమె భర్త శివారెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఈ ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పెంటన్న యాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేకమంది పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించడమే ఈ నిధి ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిగట్ల గ్రామ మాజీ సర్పంచ్ చెన్నకేశవులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు- 53**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి.సంపత్ రావు**



ములుగు జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ సంపత్ రావు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీచేసి

పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మాట ఇస్తే తప్పుకునేదే లేదు

**నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క**





మంగపేట, మే 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. తాను ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ దశలవారీగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. సోమవారం మంగపేట మండలం శనగకుంటగ్రామంలో అగ్నిమాపక బాధితులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో శనిగ కుంటలోని కొన్ని కుటుంబాల వారు సర్వస్వం కోల్పోగా ఆ క్షణమే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితకుటుంబాలకు వంట సామాన్లతో పాటు బట్టలను అందజేయడం జరిగిందని, 300 స్వచ్ఛంద సంస్థలతో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం జరిగిందని వివరించారు. అగ్నిమాపక బాధితులు ధైర్యం కోల్పోకుండా ఆత్మవిశ్వాసం కల్పించడానికి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఐటిడిఏ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి ఎద్దడిని నివారించడానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నేడు ప్రతి ఇంటి ఇంటికి నల్లాల ద్వారా మంచినీటిని అందించడం జరుగుతుందని, గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భూమి పూజ చేయడం సంతోషం కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటున్నామని, పరిపాలన కేంద్రంగా ఉంటున్న ఐటీడీఏలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడమే కాకుండా అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న లబ్ధిదారులకు త్వరగాతిన బిల్లులు చెల్లించడానికి కలెక్టర్ చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ శనిగకుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న కారణంగా గ్రామస్తులు నీటిని నిలువ చేసుకొని సేవించడం వలన అనేక వ్యాధుల బారిన పడ్డారని, మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో మంచినీటి సమస్యను తీర్చామని అన్నారు. ప్రభుత్వం, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ప్రతి పనిని చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి చొరువ చూపుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరువిషయంలో మధ్యవర్తులకు ఏమాత్రం అవకాశం కల్పించడం లేదని స్పష్టం చేశారు. వరద ముప్పు, అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా సాయంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) వత్సల్ టొప్పో తో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా బయ్యారం మండలం ఇరుసులాపురం గ్రామానికి చెందిన రామగిరి శ్రీను తను వికలాంగుడినని తన తండ్రి కూడా వికలాంగుడని తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు కమిటీ ద్వారా జాబితాలో వచ్చిందని కానీ తర్వాత గ్రామ కార్యదర్శి తన తల్లికి 57 సంవత్సరాలు ఉన్నందున ఇల్లు మంజూరుకు అర్హత లేదని అంటున్నారని దయచేసి తన తల్లి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇవ్వగలరని కోరారు. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి స్రవంతి తన భర్తకు దూరంగా ఉంటూ పాపతో ఒంటరిగా జీవిస్తున్నానని ప్రస్తుతం తన అమ్మమ్మ దగ్గర ఉంటున్నానని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధి కొరకు కాంట్రాక్టు జాబ్ కానీ అంగన్వాడిలో ఉద్యోగం గానీ ఇప్పించగలరని కోరారు అదేవిధంగా తన అమ్మమ్మ పేరు మీద ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ జాబితాలో వచ్చినప్పటికీ గ్రామ కార్యదర్శి తన అమ్మమ్మ 60 ఏళ్ళు ఉన్నదని అర్హత కాదని చెప్పారు. తనకున్న 112 గజాల స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయాలని కోరారు.

మహబూబాబాద్ పట్టణం రెడ్డి బజారుకు చెందిన కె.జ్యోతి తనకు డాక్టర్ కుమారస్వామి హాస్పిటల్ వద్ద 96 గజాల ఇంటి స్థలం ఉన్నదని దానిని ఇతరులు ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించుకున్నారని అట్టి నా యొక్క స్థలాన్ని తిరిగి నాకు అప్పగించగలరని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి ఈ రోజు ప్రజావాణిలో వచ్చిన (85) దరఖాస్తులను పరిష్కారం కొరకు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డిసిఒ వెంకటేశ్వర్లు, సి.పి.ఓ సుబ్బారావు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ సహాయ సంచాలకులు నరసింహమూర్తి, బి.సి. డెవలప్మెంట్ అధికారి నరసింహా స్వామి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, డిపిఓ హరిప్రసాద్, జి.ఎం.ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశారాం, హౌసింగ్ అధికారి రాజయ్య, ఎల్.డి.ఎం సత్యనారాయణ మూర్తి, అడిషనల్ డిఆర్డిఏ జయశ్రీ, పెన్షన్ విభాగం అధికారి శంకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పవన్ కుమార్, వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# మహాదేవపూర్ లో రైలు పట్టాలు పడ్డాయా..?

**కానీ రైలు రావడం లేదని చూస్తున్నారా..?**

**పుష్కరాల ముందే పట్టించుకోకపోతే.. ఇంకెప్పుడు..!**

**విమర్షలతో అభిప్రాయాలను వెలుబుచ్చుతున్న స్థానికులు**



మహాదేవపూర్, మే 12 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా, ప్రమాదకరంగా ఉంది. మహాదేవపూర్ గ్రామ ప్రజలు ఏమంటున్నారంటే మాకు ట్రైన్ పటాలు వచ్చాయి కానీ రైల్వే రావడం లేదు.. ఈ గాడాల మీద రైలుతో అయితే మా ప్రయాణం చాలా సులభంగా ఉంటుందని వారు భావిస్తున్నారు. మహాదేవపూర్ జాతీయ రహదారి అయినటువంటి ఈ రోడ్డుకి రైలు పట్టాలు వేయడం చాలా గొప్ప అవకాశంగా మహాదేవపూర్ గ్రామ ప్రజలు విమర్శలతో భావిస్తున్నారు. పుష్కరాలు దగ్గరికి వచ్చినా రోడ్లను పట్టించుకోని ప్రభుత్వాలని చెప్తున్నారు. అక్కడ ఒక రైతు ఏమంటున్నాడు అంటే ఈ రోడ్డు నెంబర్ పట్టించుకునేది కాదులే.. ఊర్లో ఉన్న పెద్ద మనసులతో చెప్పినా కూడా నీకేం అవసరం అని చెప్పేసి మాట్లాడతారట, అందుకు గాను నేను ఎవరిని అనుసరించడం లేదు ప్రభుత్వాలు ఇలాంటి రోడ్లను తీసేసి మరమ్మతులైన చేయించేసి యాక్సిడెంట్లకు చాలామంది చనిపోవడం జరుగుతుంది దీనిని దృష్టిలో పెట్టుకోవడం లేదు. పుష్కరాల ముందే పట్టించుకోని రోడ్లను ఇక ముందు కూడా పట్టించుకోరని అక్కడి ప్రజలు గ్రామస్తులు తెలియపరుస్తున్నారు. కావున ఇట్టి పరిస్థితి పై సత్వరమే మరమ్మత్తులు నిర్వహించాలని మరికొందరు ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ భూ సామేత శ్రీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవం

**డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ కోఆర్డినేటర్ మెడికల్**

**ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజలు.**



పెబ్బేరు, మే 12 (తీన్మార్ న్యూస్:):పెబ్బేరు మండలం, కంచరావుపల్లి గ్రామంలో, ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు, గ్రామ ప్రజల మేరకు పాల్గొన్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్.జిల్లెల.ఆదిత్య రెడ్డి కి, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. తదనంతరం స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్.జిల్లెల.ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, అందరు సంతోషంగా ఉండాలని, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కంచరావుపల్లి గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న గ్రేటర్ వరంగల్ కు విదేశీ సుందరీమణుల రాక

**వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ ఫోర్ట్ ను సందర్శించనున్న సుందరీమణులు**

**వరంగల్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు**

**వేయిస్తంభాల దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లాల కలెక్టర్లు**



వరంగల్ జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన(బుధవారం) వరంగల్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. 14వ తేదీన హనుమకొండలోని హరిత కాకతీయ చేరుకుని అక్కడి నుండి వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ లోని ఖిలా వరంగల్ కోటను వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు సందర్శించనున్న నేపథ్యంలో సోమవారం హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వరంగల్ పోలీస్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హరిత కాకతీయ, వేయి స్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్, పర్యాటక శాఖ, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుందరిమణులు సందర్శించే మూడు చోట్ల ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లు, దర్శనీయ ప్రదేశాలు, పోలీస్ బందోబస్తు, వేయి స్తంభాల దేవాలయం, ఫోర్ట్ వరంగల్ వద్ద ఏర్పాటు చేయనున్న సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక ప్రదర్శనలు, మీడియా పాయింట్ల గురించి కలెక్టర్లు, కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు అధికారులతో చర్చించారు. మూడు చోట్ల పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, కమిషనర్ అధికారులకు సూచించారు. హైదరాబాదు నుండి ఈనెల 14వ తేదీన సాయంత్రం 4:35 గంటల హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ కు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు చేరుకుంటారు. హెూటల్ హరిత నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు చారిత్రక వేయి స్తంభాల దేవాలయానికి చేరుకుని అక్కడి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6:25 గంటలకు బయలుదేరి 6:40 వరంగల్ ఫోర్ట్ కు చేరుకొని అక్కడి విశిష్టతలను సందర్శించి తెలుసుకుంటారని పేర్కొన్నారు. అక్కడి కార్యక్రమాల అనంతరం 7:35 గంటలకు బయలుదేరి 7:55 గంటలకు హరిత కాకతీయ హెూటల్ కు చేరుకుంటారని పేర్కొన్నారు. హరిత కాకతీయ లో డిన్నర్ అనంతరం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరుతారని తెలిపారు. వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, పోలీస్ అధికారులు, సంభందిత జిల్లా అధికారులు, పర్యాటక, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**





జనగామ జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను, సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర లో నిర్మాణంలో ఉన్న లేబర్ ఆఫీస్, చీటకోడూరులో జరుగుతున్న ఇంట్రా పైప్లైన్ పనులను సోమవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులన్నీ నిర్దేశిత గడువు లోగ పూర్తి అవ్వాలని త్వరగా అందుబాటులోకి తీసుకరావాలని, పనులన్నీ నాణ్యతతో జరగాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈ రాజ్ కుమార్, ఏఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ

**అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**



జనగామ జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. సోమవారం చిల్పూర్ మండలం లోని పల్లగుట్ట, క్రిష్టాజీ గూడెం, చిల్పూర్ అలాగే పాలకుర్తి మండలం లోని గూడూరు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకులకు పలు ఆదేశాలిచ్చారు. ముందుగా ఇప్పటి వరకు జరిగిన ధాన్యం కొనుగోలుకి సంబందించిన రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలులో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం తరలించాలని గన్ని బ్యాగ్ లలో, రవాణాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లు, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో పుష్కర పనులు పరిశీలించిన కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం కాళేశ్వరంలో పుష్కర పనులు పరిశీలిస్తూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అద్భుతమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు లింగాకరంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకులు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

**ప్రజల నుంచి స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, మే 12 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ప్రజలు అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులను అందించేందుకు వచ్చిన ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 95 వినతులను ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కార్మికబంధు నాయిని నరసింహారెడ్డి

**మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**




హనుమకొండ, మే 12 (తీన్మార్ న్యూస్): భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు నాయిని నరసింహారెడ్డి జయంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. మొదట నాయిని నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు

కార్మికుల పక్షపాతి నర్సింహా రెడ్డి అని కొనియాడారు. ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ వెంట నడిచిన నాయకుడు నర్సింహా రెడ్డి కార్మిక లోకాన్ని ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాడిన నాయకుడు నర్సింహా రెడ్డి అని అన్నారు. నాయిని నరసింహారెడ్డి స్మారకార్థం కార్మిక మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు సైతం గతంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడిన నాయకుడు నిజమైన కార్మిక నాయకుడు నాయిని నర్సింహా రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, మైనార్టీ నాయకులు నయీముద్దీన్, నాయకులు పరశు రాములు, నాయకులు రాజు, రాజ్ కుమార్, వెంకన్న, రమేష్, మహేష్, రఘు, శ్రీకాంత్, సృజన్, అనిల్, రామ్మూర్తి, వీరు, సంపత్, సారయ్య, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



గీసుగొండ, మే 12 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పటిష్టమైన నాయకత్వాన్ని సంస్థాగత నిర్మాణంలో ప్రోత్సహించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం గీసుగొండ మండలం కొనాయమాకుల లోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో గీసుగొండ, సంగెం మండలాల మరియు 15,16,17 డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, పిసిసి పరిశీలకులు గా ఎమ్మెల్సీ ఎండి అమిర్ అలీ ఖాన్, పిసిసి అబ్జర్వర్ రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ కి బల్లమైన మండలం గీసుగొండ అని, ఒకప్పుడు బలహీనంగా ఉన్న సంగెం మండలం బలమైన మండలంగా ఎదిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఎన్నికలు పండుగ వాతావరణం లో జరుపుకోవాలని, పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, డివిజన్ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారులి

## ఘనంగా మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య జన్మదిన వేడుకలు



కాటారం, మే 12 (తీన్మార్ న్యూస్): కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య జన్మదిన వేడుకలు కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీ లో మిత్రులు అందరు కలిసి సమ్మయ్యతో కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా పంతకాని సమ్మయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని అలాగే ప్రజా సేవలో అనునిత్యం పేద ప్రజల కోసం సహాయ పడటం లో ముందు వుండే వ్యక్తి అని అన్నారు మరియు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి కుమార్ యాదవ్, హాట్కార్ రమేష్ నాయక్, గడ్డం కొమురయ్య యాదవ్,కుమ్మరి అశోక్,పంతకాని మల్లికార్జున్, పున్నం రమేష్, పెనుగొండ బాపు,బిరెల్లి మహేష్, దుంపల నవీన్, వెనుగంటి శశిధర్ రెడ్డి, మరుపాక రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి





ములుగు, మే 12 (తీన్మార్ న్యూస్): సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి, బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో సాంఘీక సంస్కర్త, బీసీ కులాల స్ఫూర్తి ప్రధాత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు ములుగు జిల్లా కేంద్రంలో’ని ఏదైనా ఒక కూడలిలో గాని, ప్రముఖ ప్రదేశంలో గాని స్థలాన్ని కేటాయించాలని, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్’కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు కొగిల మహేష్, మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము గౌడ్, మున్నూరు కాపు సంఘం నాయకులు అకుతోట చంద్రమౌళి, నవీన్, వడ్రంగి సంఘం నాయకులు చంద్రమౌళి, యాదవ సంఘం నాయకులు గొర్రె సమ్మయ్య, నాయిని బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నం మోహన్ కుమార్, జాగృతి వెంకటాపూర్ మండల అధికార ప్రతినిధి ముడిగే రాజుకుమార్, లక్ష్మిదేవిపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి

**పాక్లోని పౌరులకు నష్టం కలగుండా దాడులు**

**ఆధునిక వ్యవస్థతో పాక్ను నిర్వీర్యం చేశాం**

**అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు**

**ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి**




**న్యూఢిల్లీ,మే 12 :** పాక్ ఆక్రమిత కాశ్మీర్లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్ధవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ.. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్లో స్వదేశీ తయారీ ఆకాశ్ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్లోని కిరానా హిల్స్ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సిందూర్పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు- మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్లోని నూర్ఖాన్, రహీమ్యార్ఖాన్ ఎయిర్బేస్లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉపయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదోక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు. తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కొందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

# సీఎం రేవంత్పై ఈటెల అనుచిత వ్యాఖ్యలు

**మండిపడ్డ పిసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**భాషను మార్చుకోవాలసి సూచన**



**హైదరాబాద్,మే 12 :** మల్కాజ్గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఈటల రాజేందర్కు పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్రెడ్డి అడ్డుపడుతుంటే ఆ ఫ్రస్టేషన్ను సీఎం రేవంత్రెడ్డిపై ఈటల రాజేందర్ చూపిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో ఈటల చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీ-ఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. విమర్శలు చేసేమందుకు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడంపై మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆయన ఏ కులం అనేది క్లారిటీ- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముదిరాజా లేక రెడ్డి నా అనేది.. బీజేపీలో పదవులు రాలేదని మాపై అక్కసు ఎందుకని ప్రశ్నించారు. ఈటల అంటే నాకు కొంచెం గౌరవం ఉండేది.. కేసీఆర్, ఈటల వల్లనే కదా రాష్ట్రం అప్పుల పాలైంది అని ఆరోపించారు. నువ్వు భూములు కబ్జా చేయలేదా? కేసులు లేవా? అని అడిగారు. నీ హయంలోనే కదా భూములు కబ్జా అయ్యింది.. బీజేపీలో ఈటల ఇమడలేక పోతున్నారు.. కేసీఆర్ వైపు ఈటల చూస్తున్నట్టు ఉంది ఆయన మాటలు చూస్తుంటే.. సీనియర్ నాయకుడివి... సీఎం మీద అట్లా మాట్లాడొచ్చా?.. మీ భాష అక్షేపణీయం.. ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఏం నేర్చుకున్నారు అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈటల రాజేందర్ సంస్కారవంతంగా మాట్లాడాలి కదా? అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ అలీబాబా 420 టీంలో నువ్వు ఒక మెంబర్ వే అని ఆరోపించారు. కేటీఆర్ లాగే మాట్లాడుతున్నాడు ఈటల.. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డి, ఈటల కాదా?.. బీసీ అని చెప్పుకుంటారు మీరు... కానీ మిమ్మల్ని ఎవరు బీసీ బిడ్డలుగా గుర్తించడం లేదు.. తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన కేంద్రం వద్దకు ఎందుకు తీసుకు వెళ్లలేదని అడిగారు. ఒక్క ముదిరాజ్ బిడ్డని అయినా రాజకీయంగా ఎదగనిచ్చారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పులు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటాం.. కానీ, భాష, పద్ధతి మార్చుకో అని ఈటల రాజేందర్ కు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

# హరీష్ రావు, కవితలను సాగనంపే యత్నం

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,మే12 :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు- దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీష్రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలె నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీ-ఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కరివేపాకులా కవితను బీఆర్ఎస్లో చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు కవిత మాట్లాడితే బాగుండేదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

# యువకుడిని హత్య చేసిన గంజాయి ముఠా

**హైదరాబాద్,మే 12 :** సనగరంలో గంజాయి ఓ ముఠా రెచ్చిపోయింది. నగరంలోని కెపిహెచ్బి పరిధి సర్దార్పటేల్ నగర్లో ఓ యువకుడిపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్దార్ పటేల్ నగర్లోని ఒక పార్కులో అర్ధరాత్రి గంజాయి సేవిస్తూ అల్లరి చేస్తున్న గంజాయి గ్యాంగ్ను పక్కనే ఓ అపార్ట్మెంట్ వాచ్మెన్ వెంకటరమణ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించాడు. అయితే గంజాయి మత్తులో ఉన్న ముఠా ఆగ్రహంతో వెంకటరమణపై దాడి చేశారు. ఇనుప రాడ్డుతో గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వందబెడ్స్ ఆస్పత్రిగా పరిగి కమ్యూనిటీ సెంటర్

**హాస్పిటల్ భవనం నిర్మాణానికి మంత్రి దామోదర శంకుస్థాపన**

**వికారాబాద్, మే 12 :** పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను వంద బెడ్ల ఏరియా హాస్పిటల్గా అప్గ్రేడ్ చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్కు సుమారు రూ.26 కోట్ల వ్యయం వెచ్చించి, రెండు సంవత్సరాల్లో కొత్త హాస్పిటల్ను ప్రజల సేవకోసం అందుబాటు లోకి తెచ్చే దిశగా వారు చర్యలు తీసుకుంటు-న్నారని తెలిపారు. హాస్పిటల్లో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా పరిగిలో హాస్పిటల్ భవనం నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేకంగా, కిడ్నీ పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్లో బెడ్లు, మిషన్ల సంఖ్య పెంచే పక్రియను ప్రారంభించామన్నారు. హాస్పిటల్లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు- చేయడం ద్వారా, రోడ్డు ప్రమాదాలు ఇతర ఎమర్జెన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడే సదుపాయాలు అందజేస్తామని చెప్పారు. అంబులెన్స్ సేవలను మరింత మెరుగుపరచేందుకు, కొత్త అంబులెన్స్లు తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి, ముఖ్యంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్ను పది నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు- చెప్పారు. ఇటీ-వలే 213 కొత్త అంబులెన్స్లను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్స్లు అందుబాటు-లోకి తీసుకొచ్చే వాగ్దానం చేశారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు- చేసే దిశగా పరిశీలన చేపడుతున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యను అందించడం, యువతకు దేశం , విదేశాలలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసినట్లు-, మరో 2300 పోస్టుల భర్తీ పక్రియ కూడా త్వరలో పూర్తి కానున్నట్లు- వెల్లడించారు. హెల్త్ క్యాంపెయిన్లు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్సీడీ (నాన్- కమ్యూనికబుల్ డిసీజెస్) క్లినిక్స్ ఏర్పాటు- చేయడం, అలాగే 4 రీజనల్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు- పై కూడా దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజలు తమ ఆహార అలవాట్లను సరిదిద్దుకుని, వ్యాయామం చేయడం ద్వారా వ్యాధుల నుండి రక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటళ్ల రూపురేఖలను మార్చి, వాటిని ఆకర్షణీయంగా , పేషెంట్లకు సౌకర్యవంతమైన వాటిగా మారుస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందరె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాక్, టిబెట్లలో భూకంపం

**పదికిలోమీటర్ లోతులో ప్రకంపనలు.. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి**



**న్యూఢిల్లీ,మే12 :** పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడించింది. పాక్లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్సీఎస్ వెల్లడించింది. పాకిస్థాన్లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్సీఎస్ ఎక్స్లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాహ్నం 1.26 గంటలకు పాకిస్తాన్లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది. ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ బౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్ ఫంఖ్తున్ఖ్వా, గిల్గిట్-బాల్టిస్థాన్ ప్రావిన్స్లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్సీఎస్ అధికారులు వివరించారు. ఇకపోతే టిబెట్లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్పై 3.7గా నమోదైంది. ఎన్సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి.. ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్సీఎస్ తెలిపింది. కాగా ఇటీ-వల కాలంలో భూకంపాలు ప్రజలకు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయి. తరచూ ఏదో ఒక దేశంలో భూకంపం సంభవిస్తోంది. ఇటీవలే థాయిలాండ్లో సంభవించిన భూకంపం వల్ల తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం కలిగింది. కొద్ది రోజుల క్రితమే భారత్, పాకిస్థాన్లలో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలేదు. తాజాగా టిబెట్లో భూకంపం సంభవించింది. అయితే ఇప్పటి వరకు ప్రాణ నష్టం జరగలేదని తెలియవచ్చింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు!

ప్రపంచంలో ఇప్పటకే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివారణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది.

ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు. ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం. ఎఫ్-16లను కూడా మన వాయుసేన కుప్పకూల్చింది.భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం మాత్రమే అని ప్రపంచానికి చాటాం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మ-రణించినట్టు- జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ భారత్‌పై దాడిచేయబోయి దెబ్బతిన్నది. దీంతో దిక్కుతోచక అమెరికా కాళ్లు పట్టుకుంది. ఇదే అదనుగా ట్రంప్ వేలు పెట్టాడు. ట్రంపం తీరు స్వదేశంలోనే వివాదాస్పందగా ఉంది. ఈ క్రమంలో అతడి సూచనలు పాటించాల్సిన అసవరం లేదు. పాక్‌ను అంతకన్నా నమ్మాల్సిన అవసరం కూడా లేదు.

# చర్చలకు ముందురోజు ప్రశాంతత

**ఆదివారం నుంచి సోమవారం వరకు నిశ్శబ్దం**

**వెనక్కి తగ్గిన పాక్..సరిహద్దుల్లో ఆగన కాల్పుల మోత**



**న్యూఢిల్లీ,మే 12 :** ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది. శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమ-ర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుండానే చర్చలు జరగాలని భారతదేశం పేర్కొంది. ఇప్పటికే శనివారం 3.35గంటలకు భారత్ డీజీఎంఓతో హాట్‌లైన్‌లో పాకిస్తాన్ డీజీఎంఓ మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదించి.. వెంటనే అమలు చేయాలని పాకిస్తాన్ కోరింది. 48 గంటల పాటు కాల్పుల విరమణ అమలు తర్వాత చర్చలకు పాకిస్తాన్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారతదేశం తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం భారతదేశం సరిహద్దు వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం నియమాన్ని ఉల్లంఘించి కాల్పులు జరిపారు. ఈ విషయంపై శనివారం రాత్రే పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని, తమ సైన్యం తగిన రీతిలో సమాధానం చెబుతోందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి తీవ్రంగా హెచ్చరించింది. ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు- భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టు-కున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు- చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిం దన్నారు. అయితే పౌరులే లక్షయంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపినట్టు- మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూతలంపై ఎలాంటి నష్టం

జరగలేదన్నారు. వెస్టర్న్ ఫ్రంట్ వెంబడి ఎయిర్ బేస్‌లు, కమాడ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.

# ఇందిరాగాంధీ లాగా పాక్‌ను కట్టడి చేయలేక పోయారు

**పోరాటం కార్యరూపం దాల్చకుండానే కాల్పుల వవిరమణ**

**ఒక్క ట్వీట్‌తో సైన్యాన్నికట్టి పడేస్తే ఎలా: మంత్రి పొన్నం**



**సిద్దిపేట,మే 12 :** మన సైనికులు చేసిన పోరాటం ఎటువంటి కార్యరూపం దాల్చాక ముందే..ఏకపక్షంగా ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించిందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ముక్తకంఠంతో సైన్యానికి దేశం మొత్తం సంఘీభావం తెలిపినా, కేంద్ర ప్రభుత్వం పోరాటం ఆపివేయడం తీవ్రంగా కలిచివేసింది అన్నారు. ఒక్క ట్విట్టర్ తో దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకంగా ప్రధాని మోడీ మిగిల్చారు.. ఇందిరాగాంధీలా దాయాది దేశాన్నీ కట్టడి చెయ్యలేక పోయారు అని సెటైర్లు వేశారు. అనాడు చిన్న చిన్న ఘటనలు జరిగితే.. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను ప్రశ్నించిన మోడీ.. ఇప్పుడు చేసింది ఏంటని పొన్నం ప్రభాకర్ అడిగారు.అయితే, కేంద్ర ప్రభుత్వం చర్యలకు దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్టానం అన్ని రకాలుగా మద్దతు ఇస్తామంటే, ట్విట్టర్ పోస్టుకు స్పందించడం అందరిని కలిచి వేసిందన్నారు. ఇక, యుద్ధ విరమణ ఎందుకు జరిగిందో పార్లమెంట్ వేదికగా చర్చలు జరగాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే కోరుతున్నారు.. చర్చలు లేకుండా ఒక ట్విట్టర్ పోస్టుతో యుద్ధ విరమణ ఎందుకు చేయాల్సి వచ్చిందో ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం వాళ్ళు కూడా పాకిస్తాన్ పై చేసే దాడులకు మద్దతిస్తే, విరమణ చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది అన్నారు. ఎందుకు పోరాటాన్ని అపారాని దేశ వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది.. ఒక భారతదేశ పౌరుడిగా నేను ప్రధానినీ ప్రశ్నిస్తున్నాను అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# రామాలయ భూముల్లో మదర్సా నిర్మాణం

**జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ : బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



**సంగారెడ్డి,మే12 :** కిషన్‌గంజ్ పేరుతో జిన్నారం మదర్సాలో ఉంటున్నది ఎవరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారని ఆరోపించారు. జిన్నారంలో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిన్నారం మదర్సాపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డీవోపీటీకి ఫిర్యాదు చేస్తానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. రేవంత్ ప్రభుత్వం దేశ ద్రోహులకు మద్దతు ఇస్తుందా అని ప్రశ్నించారు. ఒక ఎంపీగా అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. జిన్నారం మత ఘర్షణలో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తలను సోమవారం సంగారెడ్డి సెంట్రల్ జైల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మీడియాతో మాట్లాడారు. జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహారిస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. జిన్నారం వ్యవహారంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. జిన్నారంలో ఏం జరుగుతుందో వెంటనే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా తాను అడిగినా సరైన సమాధానం ఎందుకు ఇవ్వలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. దేశద్రోహులను వెంటనే దేశం నుంచి పంపించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసిన ఇప్పటికి అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. హిందువులను జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిన్నారం, పటాన్‌చెరు మదర్సాల్లో చదువు చెప్పడానికి ఎక్కడి నుంచి తీసుకువచ్చారని ప్రశ్నించారు. జిన్నారం వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఏ కేసుల్లో వారిని అరెస్ట్ చేశారని నిలదీశారు. ఆ మదర్సా ఉనికి గురించి రేవంత్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు.

# ఆనాడు ఇందిర ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గలేదు

**ఆమె అపరకాళిక అని వాజ్‌పేయ్ పొగిడారు**

**కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి**



**హైదరాబాద్,మే 12 :** ప్రస్తుతం భారత్-పాకిస్తాన్ యుద్ధంపై చర్చ కంటే ఎక్కువ ఇందిరా గాంధీ ఉన్నప్పుడు జరిగిన యుద్ధం గురించే ఎక్కువగా మాట్లాడు తున్నారని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1971లో భారత్- పాక్ మధ్య భయంకర యుద్ధం జరిగింది.. అప్పుడు ప్రధాని ఇందిరమ్మ తీసుకున్న నిర్ణయాలు.. ధైర్యాన్ని యావత్ ప్రపంచం మెచ్చుకుంది.. ఇందిరా గాంధీ యుద్ధం చేసే సమయంలో కూడా ప్రతిపక్షంతో కూడా విమర్శలు రాకుండా చేశారని పేర్కొన్నారు. ఈ మధ్య జరగుతున్న పాకిస్తాన్- ఇండియా మధ్య యుద్ధంతో ఇందిరా గాంధీ జ్ఞాపకం వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతుంది అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, అమెరికా అప్పట్లో కూడా యుద్ధం ఆపాలని చూసింది.. కానీ ఇందిరాగాంధీ ఊరుకోలేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. భారతదేశ ప్రజల నిర్ణయంలో తలదూర్చొద్దని బాహాటంగానే చెప్పారు.. తప్పని పరిస్థితిలో పాకిస్తాన్ ప్రధాని తల వంచారని గుర్తు చేసుకున్నారు. ఇక, అప్పుడు ఇందిరమ్మను అటల్ బిహార్ వాజ్ పాయ్.. అపర కాళీ అని ప్రశంసించారు.. పార్లమెంట్ లో రాజకీయాలకు అతీతంగా వాజ్ పాయి ఇందిరా గాంధీని పొగిడారు అని చెప్పుకొచ్చారు. కులం, మతం కాదు.. అందరూ ఆమెను అభినందించారని చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ వస్తున్నారంటే.. మూడు రోజుల ముందే సభ పెట్టే స్థలంలో ప్రజలు ఉండే వారు.. నేను చిన్నగా ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్ శాఖకి పోయేవాడ్ని.. మా ఇంట్లో మా అమ్మ దుర్గామాత ఫోటో పక్కన ఇందిరా గాంధీ ఫోటో పెట్టి పూజించేది అన్నారు. గొప్ప కోసం కాదు.. నిజాలు కాబట్టి చెప్తున్నాను అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. ఇక, ఆ రోజుల్లో ఇందిరా గాంధీ అంటే ఇండియా గాంధీ అని పిలిచే వాళ్లు అని టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ కుటు-ంబం చరిత్ర ఇది.. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంపై కంటే ఎక్కువ చర్చ ఇందిరమ్మ చేసిన యుద్ధం గురించి మాట్లాడుతున్నారు.. కాగా, బీజేపీ మాట్లాడే దానికి తోక, తొండం ఉండదు.. బీజేపీ వాళ్లకు ఏడ్వడం ఎక్కువ, చేయడం తక్కువని సె-టైర్లు వేశారు. అమెరికా వద్దంటే ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం ఎందుకు యుద్ధం ఆపిందని ప్రశ్నించారు. మరోవైపు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ ని విమర్శించడం అంటే కాంగ్రెస్ పార్టీని తిట్టినట్లేనని చెప్పుకొచ్చారు. ప్రతీ పనికి మాలిన మాటలకు కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం లేదు.. నేను 19 ఏండ్ల క్రితం కౌన్సిలర్ నీ.. అప్పుడు ఈటల ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. నేను రౌడీలకు రౌడీ నీ.. మంచోడికి మంచివాడిని అన్నారు. కేసీఆర్ పార్టీ పెట్టకపోతే...ఈ-టె-ల ఎవరు?.. ఎవరో పుణ్యమాని లీడర్ అయ్యావు నువ్వు అని జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు.

# కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్

ఇంగ్లాండ్ పర్యటనకు ముందుకు టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్?కు రిటైర్మెంట్? ప్రకటిస్తారని వస్తున్న వార్తలే నిజమయ్యాయి. తాజాగా కింగ్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2011లో జమైకాలోని కింగ్‌స్టన్‌లో వెస్టిండీస్‌పై అరంగేట్రం చేసిన విరాట్, సుమారు 14 ఏళ్ల పాటు అద్భుతమైన కెరీర్‌ను ఆస్వాదించాడు. అలా తన టెస్ట్? కెరీర్?లో నమోదైన కోహ్లీ రికార్డులను ఓసారి నెమరవేసుకుందాం. 14 ఏళ్లపాటు భారత్ తరఫున టెస్టులకు ప్రాతినిధ్యం వహించిన విరాట్, తన కెరీర్‌లో 123 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. భారత కెప్టెన్‌గా అత్యధిక పరుగులు (5864) చేశాడు. మొత్తం 30 సెంచరీలు బాదాడు. కాగా, 2025 జనవరి 3వ తేదీన ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడాడు. టీమ్ ఇండియా తరఫున టెస్ట్?లో అత్యంత విజయవంతమైన కెప్టెన్?గా నిలిచాడు విరాట్ కోహ్లీ. 68 టెస్టులకు నాయకత్వం వహించిన అతడు 58.82 విజయశాతంతో 40 విజయాలు సాధించాడు. కోహ్లీ నాయకత్వంలో టీమ్ ఇండియా విదేశాల్లో ల్యాండ్ మార్క్ విజయాలు సాధించింది. వాటిలో ఫస్ట్ అండ్ బెస్ట్ ఆస్ట్రేలియా సిరీస్ విజయం (2018-2019). ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్?గా రికార్డు సృష్టించారు. టెస్ట్?ల్లో అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన టీమ్?ఇండియా ప్లేయర్?గా విరాట్?(7) నిలిచాడు. సచిన్, సెహ్వాగ్? రికార్డులను బ్రేక్ చేశాడు. వరుసగా నాలుగు టెస్ట్ సిరీసుల్లో నాలుగు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక బ్యాటర్ కోహ్లీనే. రాహుల్ ద్రవిడ్, డ్రాన్ బ్రాడ్?మెన్?ను అధగమించాడు. విరాట్ కోహ్లీ 2008లో భారత్ తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. కానీ తన తొలి టెస్ట్ ఆడడానికి 3 సంవత్సరాలు వేసి ఉండాల్సి వచ్చింది. 2011 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళ్లింది. విరాట్ కోహ్లీ జమైకాలో కింగ్‌స్టన్‌లోని సబీనా పార్క్‌లో అరంగేట్రం చేశాడు. విరాట్ కోహ్లీ మొదటి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 15 పరుగులు చేశాడు. అదే సంవత్సరం వాంఖడే స్టేడియంలో వెస్టిండీస్‌పై విరాట్ కోహ్లీ తొలి అర్థ సెంచరీ చేశాడు. 2012 ప్రారంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో మొదటి రెండు టెస్టుల్లో విఫలమైన తర్వాత.. విరాట్ మూడో మ్యాచ్‌లో 75 పరుగులు చేశాడు. అడిలైడ్‌లో జరిగిన చివరి టెస్టులో భారత్ ఓడిపోయింది కానీ విరాట్ 116 పరుగుల ఇన్నింగ్స్‌తో మెరిశాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ వెనక్కి తిరిగి చూడలేదు. విరాట్ కోహ్లీ భారత్ తరఫున 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో కోహ్లీ 46.85 సగటుతో 30 సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ టెస్టుల్లో ఏడు డబుల్ సెంచరీలతో టెస్ట్ ఫార్మాట్‌లో తనను తాను ఒక లెజెండ్‌గా నిరూపించుకున్నాడు. అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ సునీల్ గవాస్కర్(4), సచిన్ టెండూల్కర్(6), వీరేంద్ర సెహ్వాగ్(6), రాహుల్ ద్రవిడ్(5) కంటే చాలా ముందున్నాడు. భారత్ తరఫున అత్యధిక టెస్టులు గెలిచిన కెప్టెన్‌గా కూడా విరాట్ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా 40 టెస్టుల్లో విజయం సాధించింది. రెండు స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని పేరు మీద 27 విజయాలు ఉన్నాయి. భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ నాలుగో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, సునీల్ గవాస్కర్ మాత్రమే కోహ్లీ కంటే ఎక్కువ పరుగులు




చేశారు. ఈ ముగ్గురూ 10 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు. సెంచరీల పరంగా విరాట్ కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. సెంచరీలలో కూడా సచిన్, ద్రవిడ్, గవాస్కర్ పేర్లు కోహ్లీ కంటే ముందున్నారు. తన కెరీర్‌లో చివరి టెస్టును ఆస్ట్రేలియాతో సిడ్నీలో ఆడాడు.

**విరాట్ వీడ్కోలు.. కారణాలేంటి?**

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త చక్రం జూన్‌లో ప్రారంభం కానుంది. ఒక చక్రం రెండు సంవత్సరాలు ఉంటుంది. దీని తర్వాత ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. రెండేళ్ల పాటు టెస్ట్ ఆడటం విరాట్ కోహ్లీకి కష్టమే. ఈ పరిస్థితిలో యువ ఆటగాళ్లు ఆడితే ఫైనల్ వచ్చే సమయానికి వారు మంచి అనుభవాన్ని పొందుతారు. విరాట్ కోహ్లీ చాలా కాలంగా టెస్టుల్లో అంతగా రాణించలేకపోతున్నాడు. 2019 చివరి నాటికి విరాట్ కోహ్లీ టెస్ట్ సగటు దాదాపు 55గా ఉంది. ఇప్పుడు అది 47 కంటే తక్కువకు పడిపోయింది. 2020 నుంచి విరాట్ టెస్టుల్లో కేవలం మూడు సెంచరీలు మాత్రమే చేశాడు. ఈ కాలంలో విరాట్ సగటు 35 కంటే తక్కువగా ఉంది. విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌లో తన బలహీనతలలో ఒకదానితో చాలా ఇబ్బంది పడ్డాడు. ఆఫ్ స్టంప్ వెలుపల బంతుల్లో విరాట్ కోహ్లీ ఎక్కువగా ఔట్ అవుతున్నాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ అలాగే ఔట్ అయ్యాడు. ప్రతిసారీ బంతి అతని బ్యాట్ అంచును తాకి ఔట్ అయ్యాడు. విరాట్ కోహ్లీ వయస్సు ప్రస్తుతం 36 సంవత్సరాలు. రెండేళ్ల తర్వాత అంటే 2027లో వన్డే ప్రపంచ కప్ జరగనుంది. రోహిత్ లాగే విరాట్ దృష్టి అంతా వన్డే ప్రపంచ కప్ పైనే ఉన్నట్లు అనిపిస్తోంది. భారత్ చివరిసారిగా 2023లో ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది. ఆ జట్టు అక్కడ ఓడిపోయింది. టోర్నీలో అత్యధిక పరుగులు చేసినందుకు విరాట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా నిలిచాడు. విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్‌తో విసిగిపోయాడు. విరాట్ కోహ్లీకి ఇక ఈ ఫార్మాట్‌లో ఆడాలనే కోరిక లేదు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా విరాట్ కోహ్లీ తన సహచరులతో చాలా సార్లు నా పని అయిపోయిందని చెప్పాడు.

**మిస్సయ్యే 5 భారీ రికార్డులు**

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్ నుంచి ఎప్పుడైనా రిటైర్ కావచ్చు. కోహ్లీ రెడ్ బాల్ క్రికెట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. అయితే విరాట్ ఇప్పుడు రిటైర్ కావడం బీసీసీఐకి ఇష్టం లేదు. తన నిర్ణయంపై మళ్లీ ఒకసారి ఆలోచించుకోవాలని బీసీసీఐ విరాట్ కోహ్లీని కోరింది. ఇప్పుడు విరాట్ తన నిర్ణయాన్ని మార్చుకుంటాడో లేదో చూడాలి. విరాట్ తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే టెస్టుల్లో అనేక రికార్డులను కోల్పోతాడు. విరాట్ కోహ్లీ మిస్సయ్యే 5 రికార్డుల గురించి తెలుసుకుందాం. విరాట్ కోహ్లీ ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తే అక్కడ అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచే అవకాశం కూడా ఉంటుంది. ఇంగ్లాండ్‌లో 17 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 33 సగటుతో 1096 పరుగులు చేశాడు. ఇంగ్లీష్ గడ్డపై సచిన్ 30 ఇన్నింగ్స్‌ల్లో 54 సగటుతో 1575 పరుగులు చేశాడు. ఈ పర్యటనలో దానిని అధిగమించే అవకాశం ఉంటుంది. వన్డే, టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగులు చేసిన గొప్ప బ్యాటర్‌గా రికార్డు సాధించనున్నాడు. విరాట్ కోహ్లీ వన్డేల్లో ఈ రికార్డును ఎప్పుడో దాటాడు కానీ ప్రస్తుతం టెస్టుల్లో 9230 పరుగులు మాత్రమే చేశాడు. విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్ నిర్ణయానికి కట్టుబడి ఉంటే 10 వేల పరుగులు పూర్తి చేయడానికి ముందే టెస్ట్ క్రికెట్‌ను వదిలివేసినట్లు అవుతుంది. భారత్ ఇప్పటివరకు 589 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా.. ఆ జట్టు 181 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. సచిన్ టెండూల్కర్ గరిష్టంగా 72 విజయాలలో ప్లేయింగ్ 11లో భాగంగా ఉన్నాడు. విరాట్ 62 మ్యాచ్‌ల విజయాల్లో భాగమయ్యాడు. సచిన్ రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది కానీ విరాట్ రిటైర్ అయితే వెనుకబడిపోతాడు. భారత్ గెలిచిన టెస్ట్ మ్యాచులలో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచే అవకాశం కూడా ఉంది. సచిన్ టెండూల్కర్ 72 టెస్టుల్లో 113 ఇన్నింగ్స్‌ల్లో 5946 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4746 పరుగులు చేశాడు. సచిన్ రికార్డును బద్దలు కొట్టాలంటే కోహ్లీకి 1201 పరుగులు అవసరం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. భారత మాజీ కెప్టెన్ 40 మ్యాచ్‌ల్లో 2716 పరుగులు చేశాడు. రోహిత్ రిటైర్ అయ్యాడు. విరాట్ 46 మ్యాచ్‌ల్లో 2617 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. ఒకవేళ విరాట్ రిటైర్ అయితే రోహిత్ రికార్డు చెక్కు చెదరకుండా ఉంటుంది.




## గంభీర్ వల్లే వరుసగా రిటైర్మెంట్ ప్రకటనలా?

### అశ్విన్, రోహిత్, కోహ్లీ ప్రకటనలపై విమర్శలు

భారత టెస్ట్ క్రికెట్‌లోని ముగ్గురు దిగ్గజాలు భారత కోచ్ గంభీర్ వల్లే వరుసగా రిటైర్మెంట్ ప్రకటించారని ప్రచారం జరుగుతోంది. అశ్విన్, రోహిత్ తర్వాత విరాట్ కోహ్లీ కూడా గంభీర్ వల్లే రిటైర్ అయ్యాడని వార్తలు వస్తున్నాయి. ఆస్ట్రేలియన్ టెస్ట్ సిరీస్ సమయంలో ఏమి జరిగిందో బయటి ప్రపంచానికి తెలియదు. కానీ ఆ ఒకే ఒక్క టెస్ట్ సిరీస్ సమయంలో ముగ్గురు భారత టెస్ట్ దిగ్గజాలైన అశ్విన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ కోసం ఒత్తిడి తెచ్చారని వార్తలు వస్తున్నాయి. గతేడాది న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో దారుణమైన ఓటమిని చవిచూసిన తర్వాత భారత టెస్ట్ జట్టు ఆస్ట్రేలియాతో తలపడింది. ఆ సిరీస్‌లో అశ్విన్, కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లపై బాగా రాణించి రన్స్ సాధించాలనే ఒత్తిడి ఉండేది. రవిచంద్రన్ అశ్విన్‌కు మ్యాచ్‌లలో అవకాశం ఇవ్వరని ముందే తెలియజేసి ఉండాలి. ఎందుకంటే అశ్విన్ రెండో మ్యాచ్ సమయంలో రిటైర్ అవుతున్నట్లు టీమిండియా యాజమాన్యానికి తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న తర్వాత అశ్విన్‌కు మూడో టెస్ట్ మ్యాచ్‌లో అవకాశం లభించింది. ఆ మ్యాచ్‌లో అశ్విన్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అనంతరం నాలుగో మ్యాచ్‌లో అవకాశం ఇవ్వరని తెలిసి అశ్విన్ వెంటనే తన రిటైర్మెంట్ ప్రకటించి దేశానికి తిరిగి వచ్చాడు. టెస్ట్ సిరీస్ మధ్యలో అశ్విన్ రిటైర్మెంట్‌కు గల కారణాన్ని చాలా మంది ప్రశ్నించారు. దానికి రవిచంద్రన్ అశ్విన్ ఇంకా స్పష్టమైన సమాధానం ఇవ్వలేతదు. జట్టు మేనేజ్‌మెంట్‌లో అశ్విన్ పై ఒత్తిడి తెచ్చారా లేదా ఏదైనా అగౌరవ సంఘటనలు జరిగాయా అనే దానిపై అప్పట్లో సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తర్వాత అందరూ ఆ సంఘటన గురించి మర్చిపోయారు. అనంతరం భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఆ తర్వాత ఐపీఎల్ సిరీస్ నిర్వహించారు. భారత టెస్ట్ జట్టు తదుపరి ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లో పాల్గొనాల్సి ఉంది. ఆ టెస్ట్ సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారని భావించినప్పటికీ.. రోహిత్ శర్మ కొన్ని రోజుల క్రితం టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. కొన్ని రోజుల క్రితం వరకు రోహిత్ శర్మ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఆడతానని ఇంటర్వ్యూలలో చెబుతుండటం గమనార్హం. టెస్ట్ మ్యాచ్‌లు ఆడాలని ఆసక్తిగా ఉన్న ఎవరైనా అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటిస్తే ఈ నేపథ్యంలో ఏం జరిగి ఉండవచ్చు అనే ప్రశ్న తలెత్తుతుంది. అదే ఆస్ట్రేలియన్ టెస్ట్ సిరీస్‌లో ఐదో టెస్ట్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఆడలేదు. ఆ సిరీస్‌లో, అంతకు ముందు జరిగిన సిరీస్‌లో రోహిత్ శర్మ బాగా స్కోరు చేయడంలో విఫలమైన తర్వాత అభిమానులు కూడా రిటైర్ కావాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితిలోనే రోహిత్ శర్మను ఐదో టెస్ట్ మ్యాచ్‌లో మాత్రమే జట్టు నుంచి తొలగించారు. రోహిత్ శర్మ ఆ సమయంలోనే తన రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ఊహించినప్పటికీ.. ఆ తర్వాత తాను మళ్లీ ఆడతానని స్పష్టంగా వివరించాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ మధ్య విభేదాలు తలెత్తాయని వార్తలు వచ్చాయి. కానీ ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ సిరీస్‌లో ఇద్దరూ కలిసి పని చేసి భారత జట్టు ట్రోఫీని గెలుచుకోవడంలో సహాయపడ్డారు. కాబట్టి అంతా బాగానే ఉంది. తదుపరి ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కెప్టెన్‌గా ఉంటారని భావించిన రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాడు. అనంతరం విరాట్ కోహ్లీ మాత్రమే మిగిలి ఉన్నాడు. విరాట్ కోహ్లీ వయస్సు కేవలం 36 ఏళ్ల కాబట్టి మరో రెండేళ్ల పాటు భారత టెస్టు జట్టులో ఉంటాడని అభిమానులు ఆశించారు. కానీ అనంతరం కోహ్లీ ఇప్పుడు రిటైర్మెంట్ విషయాన్ని బీసీసీఐకి తెలియజేశాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ సందర్భంగా విరాట్ కోహ్లీ తన సహచరులకు పదే పదే ఇకపై టెస్ట్ మ్యాచ్‌లు ఆడనని చెప్పాడు. కానీ ఎవరూ దానిని సీరియస్‌గా తీసుకోలేదు. ఎందుకంటే విరాట్ కోహ్లీ బ్యాటింగ్ ఫామ్ బాగా లేకపోవడం వల్లే ఇలా మాట్లాడుతున్నారని ఇతర ఆటగాళ్లు భావించారు. కానీ ఆస్ట్రేలియన్ టెస్ట్ సిరీస్ సమయంలో విరాట్ కోహ్లీ ఏదో విధంగా ఒత్తిడికి గురయ్యాడు. అందుకే విరాట్ కోహ్లీ వెంటనే రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నాడు. ఈ మూడు రిటైర్మెంట్ నిర్ణయాలను పోల్చి చూస్తే కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ముగ్గురికి మళ్లీ అవకాశం ఇవ్వనని చెప్పి ఉండవచ్చు. అందుకే ఈ ముగ్గురూ రిటైర్మెంట్ ప్రకటించారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు భారత జట్టు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను నియమించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. టెస్ట్ మ్యాచ్‌లలో 35 బ్యాటింగ్ సగటుతో పరుగులు చేస్తున్న శుభ్‌మన్ గిల్ కెప్టెన్ ఎలా కాగలడు? గిల్ బాగా స్కోరు చేయకపోతే అతడిని జట్టు నుంచి తొలగించాల్సి వస్తుందా? కొంతమంది అభిమానులు కూడా ఈ ప్రశ్నను లేవనెత్తారు. టెస్ట్ ఓపెనర్ రోహిత్ శర్మ రిటైర్ అయినప్పటి నుంచి అతడి స్థానంలో ఓపెనింగ్ కోసం కేఎల్ రాహుల్, సాయి సుదర్శన, అభిమన్యు ఈశ్వరన్ వంటి అనేక మంది ఆటగాళ్లు వేచి ఉన్నారు. కానీ విరాట్ కోహ్లీ స్థానంలో ఎవరు బ్యాటింగ్ చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. యువ ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు ఇవ్వాలని భావించి గంభీర్ ఈ ముగ్గురు ఆటగాళ్లను తొలగించి ఉండవచ్చు. కానీ ముగ్గురిని ఒకేసారి జట్టు నుంచి బహిష్కరించడం సరైనదేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడు

### క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ స్పందించాడు. కోహ్లీ ఓ అద్భుతమైన ఆటగాడని కొనియాడని సచిన్.. తన ఆటతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాడని చెప్పాడు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ మరింత సక్సెస్ సాధించాలని ఆకాంక్షించాడు. విరాట్ కోహ్లీ సోమవారం సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగభరతమైన పోస్ట్‌తో టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. గుండె నిండా సంతోషంతో తనకు నచ్చిన ఆట నుంచి తప్పుకుంటున్నానని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు. కోహ్లీ రిటైర్మెంట్‌పై ఎక్స్‌వేదికగా స్పందించిన సచిన్.. ఓ సంఘటనను గుర్తు చేసుకున్నాడు. తన చివరి టెస్ట్ మ్యాచ్ రోజు కోహ్లీ చేసిన పని ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపాడు. 'కోహ్లీ.. నువ్వు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో నాకు ఓ అద్భుతమైన ఘటన గుర్తుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం నా చివరి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా.. నువ్వు మీ దివంగత తండ్రి ఇచ్చిన ఓ దారాన్ని నాకు బహుమతిగా ఇచ్చేందుకు ప్రయత్నించావు. అది నీ వ్యక్తిగతమైనది కావడంతో నేను స్వీకరిచలేకపోయాను. అయితే ఆ చర్య నా హృదయాన్ని హత్తుకుంది. నా మనసులో చిరస్థాయిగా ఉండిపోయింది. అలాంటి దారాన్ని నేను ఇవ్వలేను. దయచేసి నా అభిమానాన్ని, అభినందనలను స్వీకరించండి. నీ ఆటతో ఎంతో యువ క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చావు. పరుగుల కంటే ఎక్కువే ఈ భారత క్రికెట్‌కు అందించావు. నీ అద్భుతమైన కెరీర్‌కు అభినందనలు.'అని సచిన్ ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో 123 టెస్టులు ఆడి 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు ఉన్నాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో కోహ్లీ సక్సెస్‌ఫుల్ టీమిండియా కెప్టెన్. అతని సారథ్యంలో 68 మ్యాచ్‌లు ఆడిన టీమిండియా 40 మ్యాచ్‌లు గెలిచింది. మరో 770 పరుగులు చేసుంటే కోహ్లీ 10వేల పరుగుల క్లబ్‌లో చేరేవాడు.

## కోహ్లీ రిటైర్మెంట్‌పై అనుష్కశర్మ భావోద్వేగం



టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ సోమవారం టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ కెరీర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో సుదీర్ఘ పోస్ట్‌తో ముగించాడు. 2011 జూన్‌లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన విరాట్ కోహ్లీ 14 ఏళ్ల అనంతరం టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. విరాట్ కోహ్లీ చివరిసారిగా 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆడుతూ కనిపించాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌పై ఆయన సతీమణి అనుష్క శర్మ స్పందించారు. టెస్టులు ఆడుతున్నప్పుడు విరాట్ కోహ్లీ రిటైర్ కావాలని అనుష్క కోరుకుంది. కానీ విరాట్ కోహ్లీ అలా చేయలేదు. అనుష్కశర్మ ఇన్‌స్టాలో ఇలా రాసుకొచ్చింది. " అభిమానులు కోహ్లీ రికార్డులు, మైలురాళ్ల గురించి మాట్లాడుకుంటారు. కానీ నేను నువ్వు ఎప్పుడూ చూపించని కన్నీళ్లను, ఎవరూ చూడని పోరాటాలను ఈ ఫార్మాట్‌పై మీరు చూపిన ప్రేమను చూశాను. ఇదంతా నిన్ను ఎంత దూరం చేసిందో నాకు తెలుసు. ప్రతి టెస్ట్ సిరీస్ తర్వాత కొంచెం తెలివిగా, వినయంగా తిరిగి వస్తారు. మీరు ఎదగడం చూడటం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. తెల్ల జెర్సీలో ఆడుతున్నప్పుడే నువ్వు రిటైర్ అవుతావని అనుకున్నాను. కానీ నువ్వు నీ మనసు మాట విన్నావు. నువ్వు ఎంతో గొప్పపేరును సంపాదించావని చెప్పాలనుకుంటున్నా." అంటూ అనుష్క శర్మ భావోద్వేగ పోస్ట్ చేశారు. బాలీవుడ్ నటీమణులు, క్రికెటర్లు తరచుగా ప్రకటన చిత్రాలలో కనిపిస్తారు. కొన్ని మీడియా నివేదికల ప్రకారం.. విరాట్, అనుష్క ఒక షాంపూ కోసం ప్రకటనలో నటించారు. ఇది వారి మొదటి సమావేశం కాగా.. దీన తర్వాత మాత్రమే డేటింగ్ ప్రారంభమైంది. కొన్ని సంవత్సరాలు డేటింగ్ తర్వాత అనుష్క శర్మ, విరాట్ కోహ్లీ డిసెంబర్ 2017లో వివాహం చేసుకున్నారు. జనవరి 11, 2021న అనుష్క కుమార్తె వామికకు జన్మనిచ్చింది. ఫిబ్రవరి 15, 2024న కుమారుడు 'అకాయ్'కు జన్మనిచ్చింది. ఈ రోజుల్లో అనుష్క సినిమాలకు దూరంగా ఉంది. తన పిల్లలను పెంచడానికి తన సమయాన్ని కేటాయిస్తోంది. విరాట్ కూడా ఎక్కువ సమయం కుటుంబంతోనే గడుపుతున్నాడు.



ఎన్టీఆర్ -నీల్ సినిమాలో

# శ్రద్ధా కపూర్

పాన్ ఇండియా స్టార్ జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో చేస్తున్న మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. మొన్నటి దాకా కర్ణాటకలో ఓ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఫారిన్ టూర్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ మూవీలో హీరోయిన్ గురించి ఎప్పుడూ ఏదో ఒక న్యూస్ వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే రుక్మిణీ వసంత్ నటిస్తుందనే టాక్ ఎక్కువగా వచ్చింది. ఆమె పేరుపై ఇంకా కన్ఫర్మేషన్ రాలేదు. ఈ క్రమంలోనే మరో స్టార్ హీరోయిన్ ను ఇందులోని సెకండ్ హాఫ్ కోసం తీసుకుంటున్నారంట. సెకండ్ హాఫ్ లో కీలక పాత్ర కోసం ఆమెను తీసుకుంటున్నట్టు- తెలుస్తోంది. ఆమె ఎవరో కాదు బాలీవుడ్ బడా హీరోయిన్ శ్రద్ధా కపూర్. ఆమెకు ఇప్పటికే ప్రశాంత్ నీల్ స్టోరీ గురించి చెప్పగా దాదాపు ఓకే చెప్పేసిందంట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రాబోతున్నట్టు తెలుస్తోంది. శ్రద్ధా కపూర్ కు అటు- బాలీవుడ్ తో పాటు- ఇటు- సౌత్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమెను ఇందులో తీసుకుంటే బిజినెస్ పరంగా కూడా కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శ్రద్ధా కపూర్ మొన్ననే స్త్రీ-÷-ర2 సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ పాన్ ఇండియా సినిమాలో ఆమె నటిస్తే మూవీకి మంచి క్రేజ్ పెరుగుతుందని.. హిందీ మార్కెట్ లో ఇది బాగా కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్టు- చెబుతున్నారు.

ఛాన్స్ మిస్ చేసుకున్న

# కాజల్



టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న నటీమణులలో కాజల్ అగర్వాల్ ఒకరు. ఇప్పటి వరకు ఎన్నో సినిమాలతో, అద్భుతమైన విజయాలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా ఇతర భాషలోను దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. తన నటన అందంతో ఇండియా వ్యాప్తంగా మంచి క్రేజ్, ఫ్యాన్ ఫాలోయింగ్ దక్కించుకుంది. ఇక పోతే కాజల్ కేవలం హీరోయిన్ పాత్రలు మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. అయితే తాజాగా ఈ అమ్మడు, నాగార్జునకు సంబంధించిన ఆసక్ఇకర వార్త ఒకటి వైరల్ అవుతుంది..టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలలో ఒకరైనా నాగార్జున ఇంకా కాజల్ కాంబోలో ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా రాలేదు. కానీ వీరిద్దరి కాంబోలో రెండు సినిమాలు మిస్ అయినట్లు- తెలుస్తోంది. నాగార్జున నటించిన 'రగడ' అనే మూవీ చూసే ఉంటారు. ఇందులో అనుష్క, ప్రియమణి హీరోయిన్లుగా నటించారు. అయితే మొదట ఈ మూవీలోని ప్రియమణి పాత్రకు కాజల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల ఆమెను కాకుండా ప్రియమణిని తీసుకున్నారట. ఇక నాగార్జున హీరోగా రూపొందిన 'ది ఘోస్ట్' మూవీ లో కూడా మొదట కాజల్‌ను హీరోయిన్ గా అనుకున్నారట. కానీ అది కుదరకపోవడంతో ఆ సినిమాలో సోనాల్ చౌహాన్ ను హీరోయిన్‌గా తీసుకున్నారు. ఇలా రెండు సార్లు నాగార్జున తో నటించే అవకాశాన్ని కాజల్ మిస్ అయినట్లు- తెలుస్తోంది.



# బెంజ్‌లో ప్రియామోహన్

లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ నుండి ఇప్పటి వరకు త్రీ మూవీస్ వచ్చాయి. ఖైదీ, విక్రమ్, లియో ఈ మూడింటికీ లోకేశ్ కనగరాజే దర్శకుడు. కథలన్నీ ఆయనవే. కానీ ఫోర్త్ ఇన్‌స్టాల్ మెంట్ మూవీ బెంజ్‌లో కొత్త దర్శకుడికి ఛాన్స్ ఇచ్చాడు లోకీ. రోమియో అండ్ సుల్తాన్ ఫేం బక్కియరాజ్ కన్నన్‌కు బెంజ్‌ను డీల్ చేసే బాధ్యతలు అప్పగించాడు. రాఘవ లారెన్స్ హీరోగా వస్తోన్న ఈ ప్రాజెక్టుకు లోకీ స్టోరీ ఇవ్వడంతో పాటు.. ప్రజెంటర్‌గా వ్యవహరి స్తున్నాడు. బెంజ్ ఎనౌన్స్ చేసి సిక్స్ మంత్స్ దాటింది. కానీ కూలీ ప్రాజెక్టులో బిజీగా ఉన్న నేపథ్యంలో లోకేష్ కనకరాజ్ బెంజ్ కథకు మెరుగులు దిద్దలేదని తెలుస్తోంది. ఇక ఇప్పుడు అన్నీసెట్ అవడంతో బెంజ్ ను స్టార్ట్ చేసాడు.

తాజా అప్డేట్ ప్రకారం నేడు ఈ సినిమాను అధికారకంగా స్టార్ట్ చేసారు. చెన్నై లో షూటింగ్ మొదలు పెట్టారు. బెంజ్‌లో లారెన్స్‌తో పాటు- సీనియర్ హీరో మాధవన్, అలాగే మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ మెయిన్ లీడ్స్‌గా కనిపించబోతున్నారు. కోలీవుడ్ భామ ప్రియా మోహన్ హీరోయిన్‌గా నటించబోతుంది. బెంజ్ అవుట్ పుట్ మరింత వయెలెంట్‌గా కథ నేపథ్యంలో రానుంది. ఇక ఈ సినిమాకు తమిళ్ నయా మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ బాణీలు సమకూరుస్తున్నారు. దీని తర్వాత ఖైదీ2ని పట్టాలెక్కించనున్నాడు లోకీ. మరీ బెంజ్ కోసం రోలక్స్ తరహా రోల్ రీ క్రియేట్ చేశాడో, కొత్త క్యారెక్టర్ డిజైన్ చేశాడో చూడాలి.

నందమూరి కుటుంబంలో

# మరో తారకరామారావు



నందమూరి హరికృష్ణ మనవడు, జానకీరామ్ కుమారుడు నందమూరి తారక రామారావు హీరోగా పరిచయమవుతున్న విషయం తెలిసిందే. నందమూరి వంశం నాలుగో తరం వారసుడిగా తారక్ ఎంట్రీ- ఇవ్వబోతున్నాడు. ప్రముఖ దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, గారపాటి లోకేశ్వరి తదితరులు హాజరయ్యారు. నారా భువనేశ్వరి హీరో హీరోయిన్లపై క్లాప్ కొట్టి వారిని అభినందించారు. అయితే ఈ మూవీ ప్రారంభమైన సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. తారక రామారావు ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్టీఆర్ గొప్ప విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని సీఎం చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మూవీ ప్రారంభోత్సవం అనంతరం హీరో తారక రామారావు మాట్లాడుతూ, మా ముత్తాత ఎన్టీఆర్, మా తాత హరికృష్ణ, మా నాన్న జానకీరామ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతోనే ఉంటాయని నమ్ముతున్నాను. ఈ రోజు నా కుటుంబ సభ్యులందరూ నన్ను ప్రోత్సహించడానికి ఇక్కడికి రావడం ఎంతో సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకుల ప్రేమాభిమానాలే నన్ను ముందుకు నడిపిస్తాయని నమ్ముతున్నాను. ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచి మీడియా ఎంతో సహకరించింది. వారందరికీ కృతజ్ఞతలని అన్నారు.

# పాన్ ఇండియా పేరుతో వంచన

## అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు



తన వ్యాఖ్యలతో కొత్త వివాదానికి అనురాగ్ కశ్యప్ తెరలేపాడు. ఇటీవల వస్తున్న పాన్ ఇండియా చిత్రాలు అనేవి ఒక పెద్ద స్కాం అని విమర్శించాడు. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ టస్ట్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం 'పాన్-ఇండియా' అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ'వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయన్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463